క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: వరంగల్‌లోని పలు ప్రాంతాల్లో ఈనెల 5న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని ఎన్పీడీసీఎల్ వరంగల్ టౌన్ డీఈ ఎస్.మల్లికార్జున్ తెలిపారు. ఓల్డ్ ఎమ్మార్వో కార్యాలయం, విశ్వనాథ కాలనీ, ఆజంజాహి మిల్ పోలీసు స్టేషన్, పద్మశాలి కాలనీ ప్రాంతాల్లో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో వివరించారు. అలాగే, హనుమకొండలోని పలు ప్రాంతాల్లో మంగళవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డీఈ జి.సాంబరెడ్డి తెలిపారు. శ్రీనగర్ కాలనీ, బొక్కలగడ్డ, లష్కర్ బజార్, కుమార్‌పల్లి ప్రాంతాల్లో ఉదయం 8గంటల నుంచి 11 గంటల వరకు, ప్రశాంత్‌నగర్, సిద్ధార్థనగర్, చైతన్యపురి కాలనీ, టీచర్స్ కాలనీ -2 ప్రాంతాల్లో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, నక్కలగుట్ట మెయిన్‌రోడ్డు, ఎల్ఐసీ కార్యాలయం, ఏకశిల పార్కు, బాలసముద్రం ప్రాంతాల్లో ఉదయం 9.30గంటల నుంచి 11.30 గంటల వరకు, భవాని నగర్, హౌజింగ్ బోర్డు, ఇందిరానగర్, వికాస్ నగర్, అశోక కాలనీ ప్రాంతాల్లో మధ్యాహ్నం 3.30గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నేడు నాగుల చవితి

ఖిలా వరంగల్: కార్తీక మాసం నాగుల చవితి సందర్భంగా వరంగల్ ఉర్సు ప్రతాప్‌నగర్‌లోని నాగేంద్రస్వామి దేవాలయంలో శ్రీరాం శర్మ ఆధ్వర్యంలో ఆలయ ఈఓ ప్రసాద్ నేతృత్వంలో మంగళవారం ప్రత్యేక పూజలు జరగనున్నాయి. నాగుల చవితి సందర్భంగా ఆలయ ప్రాంగణంలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు ఈఓ ప్రసాద్ వివరించారు.

హామీలను అమలు చేయాలి


న్యూశాయంపేట: నిరుద్యోగులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కే.రమేష్ డిమాండ్ చేశారు. హనుమకొండ రాంనగర్‌లో సోమవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన అనంతరం వాటిని విస్మరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సూచించారు. నిరుద్యోగ భృతి, ఉపాధి కోసం పరిశ్రమలను స్థాపించాలన్నారు. సమావేశంలో నాయకులు తిరుపతి, చిరంజీవి, రమేష్, కుమార్, అశోక్, సంతోష్, బాబు, రాజేందర్, సతీష్, నవీన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

డిమాండ్లు నెరవేర్చాలి



ఖిలా వరంగల్: ఆటో డ్రైవర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ డిమాండ్ చేశారు. ఈమేరకు వరంగల్ ఫోర్ట్ రోడ్డులోని తన ఇంటివద్ద ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులతో కలిసి మహాధర్నా వాల్‌పోస్టర్లను సోమవారం ఆవిష్కరించి మాట్లాడారు. ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం చలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టినట్లు గుర్తుచేశారు. కార్యక్రమంలో సంజీవ, శ్రీధర్‌రెడ్డి, బాబు, సదానందం, జిలుకర స్వామి, జయరాం, యాకూబ్, సంజీవ్, రమేష్, శివ, యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

విధుల నుంచి మినహాయించాలి



హన్మకొండ అర్బన్: జిల్లాలో ఈనెల 6వ తేదీ నుంచి నిర్వహించనున్న కులగణనలో దివ్యాంగ ఉపాధ్యాయులకు ఎన్యూమరేట్ విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని దివ్యాంగ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు బిల్ల మహేందర్ కోరారు. ఈమేరకు డీఆర్ఓ గణేష్‌ను సోమవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక వైకల్యం, అంధ ఉపాధ్యాయులు ఇంకొకరి మద్దతు లేకుండా నడవడమే కష్టతరమైన సందర్భంలో కులగణనలో ఇంటింటికి తిరుగుతూ ఎలా విధులు నిర్వర్తిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం బాధ్యులు వాసుదేవరెడ్డి, స్వరూప, వెంకటేష్, సృజన, సులోచన, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులకు హెల్ప్‌డెస్క్

కాళోజీ సెంటర్: ప్రతీ సోమవారం వరంగల్ కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోవడానికి నిరక్షరాసులు ఒక దరఖాస్తుకు రూ.100 ఖర్చు చేస్తున్నట్లు కలెక్టర్ సత్యశారద దృష్టికి రావడంతో వయోవృద్ధుల సంక్షేమ సంస్థ బాధ్యులతో ఆమె మాట్లాడారు. ప్రజావాణికి దరఖాస్తు చేసుకోవడానికి వచ్చే నిరక్షరాసుల దరఖాస్తులను ఉచితంగా రాసి ఇచ్చే విధంగా సేవ చేయడానికి హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశారు. ఈమేరకు వయోవృద్ధుల సంక్షేమ సంస్థ బాధ్యులు ప్రజలకు సంబంధించిన దరఖాస్తులను ఉచితంగా రాసి వారికి అందజేస్తున్నారు. హెల్ప్ డెస్క్‌లో సంస్థ అధ్యక్షుడు మల్లారెడ్డి, కార్యదర్శి ఎన్.సదానందం, ఉపాధ్యక్షుడు గోవర్దన్, సహాయ కార్యదర్శి రాజేంద్రప్రసాద్, విజయకుమారి పాల్గొన్నారు.

సృజనాత్మకతను వెలికితీసేందుకు స్పెల్‌బీ

- 'సాక్షి' ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్షకు అనూహ్య స్పందన

హన్మకొండ: విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు 'సాక్షి' ఆధ్వర్యంలో సోమవారం స్పెల్ బీ పరీక్ష నిర్వహిస్తున్నట్లు సాక్షి వరంగల్ బ్రాంచ్ మేనేజర్ వి.శ్రీనివాస్ తెలిపారు. హనుమకొండలో సోమవారం నిర్వహించిన స్పెల్‌బీ ప్రాథమిక స్థాయి పరీక్షకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని తాళ్ల పద్మావతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్, రామన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్, ఎలైట్ ఇంటర్నేషనల్ స్కూల్, షైన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్, తేజస్విని, సెయింట్ పీటర్స్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్, బిర్లా ఓపెన్ మైండ్ ఇంటర్నేషనల్ స్కూల్, స్టాండర్డ్ హైస్కూల్‌తో పాటు వివిధ పాఠశాలల నుంచి అధిక సంఖ్యలో విద్యార్థులు హాజరైనట్లు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి సృజనాత్మక పరీక్షలు రాయాలనుకునే వారు 95055 14424 నంబర్‌లో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో సాక్షి దినపత్రిక బ్యూరో ఇన్‌చార్జ్ గడ్డం రాజిరెడ్డి, ఈవెంట్స్ మేనేజర్ ఎస్.సుమన్ గుప్తా, ఎడిషన్ ఇన్‌చార్జ్ లింగయ్య, సాక్షి బృందం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



స్పెల్‌బీ పరీక్ష రాస్తున్న బాలసముద్రంలోని షైన్ హైస్కూల్ విద్యార్థులు



పరీక్ష రాస్తున్న రామన్ హైస్కూల్ విద్యార్థులు

జిల్లా స్థాయి పోటీల కోసం ప్రయత్నిస్తా..



ప్రాథమిక స్థాయి స్పెల్‌బీ పోటీ ప్రాథమిక స్థాయి పరీక్షలో పాల్గొన్న అనుభవంతో జిల్లా స్థాయిలో వెళ్లేందుకు ప్రయత్నిస్తా. సాక్షి నిర్వహిస్తున్న స్పెల్ బీ పరీక్షలో పాల్గొనడం వల్ల పోటీ పరీక్షలు రాసే భయం పోయింది.

- జె.శరణ్య, 5వ తరగతి, షైన్ హైస్కూల్

ప్రతీ విషయంపై పట్టు



సాక్షి స్పెల్‌బీ పరీక్షలో పాల్గొనడం వల్ల కొత్త విషయాలు తెలుస్తున్నాయి. ప్రతీ విషయం మీద పట్టు లభిస్తుంది. భవిష్యత్తులో పోటీ పరీక్షలు, ఉన్నత చదువుల కోసం ఇది ఎంతగానో దోహదపడుతుంది.

- రెయాన్స్ శర్మ, 4వ తరగతి, తాళ్ల పద్మావతి ఇంటర్ నేషనల్ స్కూల్

ఆంగ్లంపై పట్టు వచ్చింది



ఇలాంటి పోటీ పరీక్షల్లో పాల్గొనడం వల్ల ఆంగ్లంపై భయం పోయి మంచి పట్టు వచ్చింది. ఈ పరీక్ష రాసిన అనుభవం భవిష్యత్తులో చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

- పి.లిఖిత, 5వ తరగతి, సెయింట్ పీటర్స్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్

మొదటిసారి పరీక్ష రాశా..



సాక్షి నిర్వహించిన స్పెల్‌బీ పరీక్షను తొలిసారిగా రాశా. నాకు చాలా ఆనందంగా ఉంది. మా టీచర్ చాలా బాగా నేర్పించారు. నేను జిల్లా స్థాయికి ఎంపిక అవుతానని అనుకుంటున్నాను.

- ఎం.మోక్షజ్ఞ రెడ్డి, 4వ తరగతి, ఎలైట్ ఇంటర్ నేషనల్ స్కూల్

కొత్తపదాలు నేర్చుకున్నా..



సాక్షి స్పెల్‌బీ పోటీ పరీక్షకు ప్రిపేర్ అయ్యేటప్పుడు నేను ఆంగ్లంలో చాలా కొత్తపదాలు, వాటి అర్థాలు తెలుసుకున్నాను. ఇలాంటి పోటీ పరీక్షలు నిర్వహిస్తున్నందుకు సాక్షికి ధన్యవాదాలు. ఈ పరీక్ష విద్యార్థులను ఎంతో ఉపయుక్తంగా ఉంది.

- వి.హన్సిక, గ్రేడ్ 5, జేఎస్ఎం హైస్కూల్

ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు



హసన్‌పర్తి: హనుమకొండ – కరీంనగర్ ప్రధాన రహదారిలోని ఎర్రగట్టు గుట్ట జంక్షన్ వద్ద ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటైంది. జంక్షన్‌లో ట్రాఫిక్ జామ్ అనే కథనం ఇటీవల సాక్షి దినపత్రికలో ప్రచురితమైంది. దాంతో పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్‌ఝా స్పందించారు. ఈమేరకు జంక్షన్‌లో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయించారు. అందుకు హనుమకొండ ఇన్‌స్పెక్టర్ సీతారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు.

క్రీడాకారిణికి అభినందనలు

హసన్‌పర్తి: తైక్వాండోలో ప్రతిభ కనబరిచిన హసన్‌పర్తి మండలం జయగిరికి చెందిన తాళ్లపల్లి స్నిగ్ధను స్థానిక ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు సోమవారం అభినందించారు. ఇటీవల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల్ జిల్లాలో నిర్వహించిన తైక్వాండో బాలికల పోటీల్లో స్నిగ్ధ పాల్గొని రజత పతకం సాధించింది. సోమవారం నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి కృషి

హన్మకొండ అర్బన్: పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని టీఎన్జీఓస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ అన్నారు. ఇటీవల నూతనంగా ఏర్పాటైన రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల ఫోరంలో జిల్లా నుంచి ఎన్నికైన అసోసియేట్ ప్రెసిడెంట్ మహ్మద్ రఫీ, జాయింట్ సెక్రటరీ బి.వెంకన్న, కార్యవర్గ సభ్యుడు శ్రీనును కలెక్టరేట్‌లోని టీఎన్జీఓస్ భవన్‌లో టీఎన్జీఓస్ నాయకులు సోమవారం సన్మానించారు. కార్యక్రమంలో ములుగు జిల్లా టీఎన్జీఓస్ అధ్యక్షుడు పోలు రాజు, ఐనవోలు ఎంపీఓ గోపు రఘుపతిరెడ్డి, జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షుడు పుల్లూరు వేణుగోపాల్, రాష్ట్ర నాయకులు శ్యాంసుందర్, మోయిజ్, లక్ష్మీప్రసాద్, పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా నేతలు అశోక్, నరేష్, రవీందర్, కిషోర్, వేణుమాధవ్, భీమ్‌రాజ్, శివకృష్ణ, యాదగిరి, తిరుపతి, టీఎన్జీఓస్ నాయకులు రాజేష్‌ఖన్నా, రాంప్రసాద్, శ్రీనివాస్, రాజీవ్, పైడిరాజు, ఎర్రప్రగడ, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆకుల రాజేందర్

సర్వేతో పేదల స్థితిగతులు తెలుస్తాయి



సదస్సులో మాట్లాడుతున్న శ్రీనివాస్

కేయూ క్యాంపస్: సర్వే ద్వారా పేదలు, యాచక వృత్తిలో ఉన్న వారి స్థితిగతులు తెలుసుకోవచ్చని కేయూ సోషియాలజీ అండ్ సోషల్ వర్క్ విభాగాధిపతి, సర్వే ప్రధాన పరిశోధన అధికారి ప్రొఫెసర్ టి.శ్రీనివాస్ అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పేదరిక నిర్మూలన కోసం మిషన్ (ఎంఈపీఎంఏ) సారథ్యంలో స్మైల్ ప్రాజెక్టు సర్వే అవగాహన సదస్సును ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సోషల్ వర్క్ విభాగంతో ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు ఆనంద్ మాట్లాడుతూ స్మైల్ ప్రాజెక్టు సర్వే ద్వారా పలు విషయాలు వెలుగులోకి వస్తాయన్నారు. సోషల్ వర్క్ విభాగం అధ్యాపకులు డాక్టర్ సుభాష్, డాక్టర్ సాహితి, డాక్టర్ శ్రవణ్, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పుల్లా రమేష్, స్మైల్ ప్రాజెక్టు నిర్వహణ సంస్థ, ఆరోగ్య పరిరక్షణ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వాలు వాగ్దానాలు నెరవేర్చాలి

న్యూశాయంపేట: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని సీపీఎం నాయకుడు సారంపల్లి మల్లారెడ్డి డిమాండ్ చేశారు. పార్టీ హనుమకొండ కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యుడు గొడుగు వెంకట్ అధ్యక్షతన సోమవారం జరిగిన స్టడీ సర్కిల్‌లో మల్లారెడ్డి మాట్లాడారు. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.రెండు లక్షల రుణమాఫీ చేయాలని సూచించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన, రైతులకు నష్టం కలిగించే విద్యుత్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని పేర్కొన్నారు. ఎన్నికల హామీలను ప్రభుత్వాలు అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వాసుదేవరెడ్డి, వీరన్న, రాములు, లింగయ్య, తిరుపతి, భానునాయక్, సీతారాం, ఏఎన్.రావు, సాంబయ్య, కిషోర్, ఉపేందర్, నారాయణ రెడ్డి, లింగమూర్తి, చారి పాల్గొన్నారు.



సమావేశంలో మల్లారెడ్డి, నాయకులు

ఫీజు బకాయిలు విడుదల చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న నరేష్

ఖిలా వరంగల్: విద్యార్థుల స్కాలర్‌షిపులు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గ్యార నరేష్ హెచ్చరించారు. వరంగల్ శివనగర్‌లోని సీపీఐ తమ్మెర భవనంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దిడ్డి పార్థసారథి, ల్యాదల్ల శరత్ అధ్యక్షతన ఏఐఎస్ఎఫ్ కౌన్సిల్ సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రూ.7,800 కోట్ల స్కాలర్‌షిపులు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను మూడేళ్లుగా విడుదల చేయలేదని ఆరోపించారు. దాంతో 13లక్షల మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ ప్రతినిధులు అభిరామ్, రాకేష్, శ్రీధర్, శివకుమార్, సంతోష్, రాజు, ఖలీల్, ప్రభాస్, సోను, తదితరులు పాల్గొన్నారు.

పింగిళి శ్రీపాల్‌రెడ్డిని గెలిపించండి

మడికొండ: పీఆర్‌టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిళి శ్రీపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర సంఘం మాజీ అధ్యక్షుడు పేరి వెంకట్ రెడ్డి కోరారు. కాజీపేట మండల శాఖ అధ్యక్షుడు దేవిరెడ్డి మాలకొండారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన టీచర్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పీఆర్‌టీయూ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి తిరునగరి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంజేపీ, లా అండ్ డిగ్రీ కళాశాల, జీహెచ్ఎస్ సోమిడి, జెడ్పీహెచ్ఎస్ మడికొండ, టీడబ్ల్యూఆర్ఈఎస్ (గర్ల్స్) రాంపూర్, జెడ్పీహెచ్ఎస్ తరాలపల్లి, జెడ్పీహెచ్ఎస్ కడిపికొండ, జీహెచ్ఎస్ (బాయ్స్) కాజీపేట పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ మహిళా అధ్యక్షురాలు బి.సంధ్యారాణి, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు దండ కోమల్ రెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ హన్యా నాయక్, జిల్లా అసోసియేట్ ప్రతినిధి సురేందర్ రెడ్డి, మండల శాఖ ప్రధాన కార్యదర్శి జంగిలి వీరప్రతాప్ పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

ఎన్జీఓస్ కాలనీలో వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవం



హన్మకొండ: హనుమకొండ ఎన్జీవోస్ కాలనీలోని భూనీల సమేత వేంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం వార్షిక బ్రహ్మోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అశ్వవాహన సేవ, విష్ణు సహస్ర స్తోత్ర పారాయణం కార్యక్రమాల్లో మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సుధాకర్ రెడ్డి, కమిటీ సభ్యులు సాయి ప్రసాద్ శ్రీరంగం, ప్రభాకర్ రెడ్డి, పద్మావతి, మనోహర్ రావు, నాగేశ్వరరావు, అర్చకులు వాసుదేవ చార్యులు, నాయకులు వెంకన్న, జానకీ రాములు, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం మహాసభల కరపత్రాల ఆవిష్కరణ



కాజీపేట: కాజీపేట పట్టణంలోని ఏఆర్‌ఆర్‌నగర్ కాలనీలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ నాయకులు కోరారు. ఈమేరకు మహాసభల కరపత్రాలను సోమవారం ఆవిష్కరించారు. బీకేఎంయూ మూడో మహాసభలకు కార్యకర్తలు భారీగా తరలిరావాలని పుర వీధుల్లో కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీకేఎంయూ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, మద్దెల ఎల్లేష్, మునిగాల భిక్షపతి, బల్లోజు రాజమణి, మాలోతు శంకర్, రాసమల్ల దీన, కుమార్, ఉషారాణి పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



ఖిలా వరంగల్: ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కార్పొరేటర్ మరుపల్లి రవి సూచించారు. వరంగల్ 40వ డివిజన్ కరీమాబాద్‌లో బల్దియా మలేరియా అధికారుల ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటా పరిసరాల పరిశుభ్రత, డెంగీ జ్వరాల నియంత్రణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఇంటి ఆవరణలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని చెప్పారు. నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు వృద్ధి చెంది వ్యాధులు వ్యాప్తి చెందుతాయని హెచ్చరించారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ పెండ్యాల బాబు, మలేరియా సిబ్బంది ప్రదీప్, కార్తీక్, గణేష్, సరిత, రజియా, రజిత, ప్రశాంత్ పాల్గొన్నారు.

ఆలయాల్లో కార్తీకమాస పూజలు

మడికొండ: 46వ డివిజన్ మడికొండలోని మెట్టు రామలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ఉదయం స్వామివారికి ప్రభాతసేవతో గోపూజ, అఖండ దీపారాధన, ప్రాతఃకాల మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అర్చనలు, అభిషేకాలు చేశారు. రామాలయంలో స్వామివారికి విశేష అర్చనలు నిర్వహించారు. సాయంకాలం సంధ్యాసమయంలో హరిహరులకు ఆకాశ దీపోత్సవం, శివాలయంలో ప్రదోషకాల రుద్రాభిషేకం, నీరాజన మంత్రపుష్పం, నక్షత్ర హారతి, చతుర్వేద స్వస్తి, రాజోపచార పూజలు, పవళింపు సేవలు చేశారు. కార్తీక మాసం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి శేషభారతి తెలిపారు. ఆలయ చైర్మన్ పైడిపాల రఘుచందర్, ధర్మకర్తలు రొడ్డ దయాకర్, బైరి రాజుగౌడ్, దండిగం శ్రీనివాస్, వస్కుల ఉమ, జ్ఞానేశ్వరి, అర్చకులు రాగిచేడు అభిలాష్‌శర్మ, పారుపల్లి సత్యనారాయణ శర్మ, విష్ణువర్ధనచార్యులు పాల్గొన్నారు.

కాశీ విశ్వేశ్వరాలయంలో..

కాశిబుగ్గ: వరంగల్ కాశిబుగ్గలోని కాశీ విశ్వేశ్వరాలయంలో కార్తీకమాస తొలి సోమవారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారు జామున కాశీ విశ్వేశ్వరుడికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం చేశారు. ఆలయంలోని సహస్ర లింగానికి 36 లీటర్ల ఆవుపాలతో అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ ఆవరణలో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. పూజా కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్ బయ్యా స్వామి, కాంగ్రెస్ నాయకులు దాసరి రాజేష్, కూచన రవీందర్, కుసుమ సతీష్, గుండేటి వెంకటేశ్వర్లు, పోశాలు, పంచాక్షరయ్య, తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా అనఘాష్టమి వ్రతం

ఖిలా వరంగల్: కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా వరంగల్ శివనగర్‌లోని సీతారామచంద్ర స్వామి దేవాలయ ప్రాంగణంలో అనఘాష్టమి వ్రత పూజను ఆలయ ప్రధాన పూజారి శివరామకృష్ణ చార్యులు, ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. మహిళలు పూజా సామగ్రితో తరలివచ్చి భక్తిశ్రద్ధలతో వ్రతం చేశారు. కార్యక్రమంలో మంచాల కృష్ణమూర్తి, శ్రీరాం రాజేష్, ఆడెపు శ్యామ్, నవీన్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

40శాతం మెస్‌చార్జీల పెంపుపై హర్షం

విద్యారణ్యపురి: పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్, మెస్ చార్జీలను 40శాతానికి పెంచడం శుభపరిణామం అని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆరెగంటి నాగరాజు అన్నారు. చార్జీల పెంపును హర్షిస్తూ హనుమకొండలోని బీసీ బాయ్స్ హాస్టల్‌లో విద్యార్థులతో కలిసి నాయకులు సోమవారం సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ఏడేళ్లుగా గత ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులకు డైట్, మెస్ చార్జీలు పెంచలేదని విమర్శించారు. ఈమేరకు సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం బాధ్యులు రాజ్‌కుమార్, నగేష్, నరేష్, రాజేందర్ పాల్గొన్నారు.

డీబీఎఫ్ పోరాటాల ఫలితమే మెస్ చార్జీల పెంపు

హన్మకొండ: దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్)తో పాటు దళిత, గిరిజన, బీసీ విద్యార్థి సంఘాల పోరాటాల ఫలితంగానే హాస్టల్, గురుకులాలు, విద్యాసంస్థల్లోని విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ తెలిపారు. ఈమేరకు హనుమకొండలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద సోమవారం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్‌తో పాటు నాయకులు, రాష్ట్రవ్యాప్తంగా హాస్టళ్లలోని సమస్యలపై సర్వే చేశారని గుర్తుచేశారు. సమావేశంలో డీబీఎఫ్ రాష్ట్ర మహిళా నాయకురాలు బొర్ర సంపూర్ణ, జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్, న్యాయవాది కలకోటి మహేందర్, నాయకులు మేకల అనిత, చుంచు నరేష్, పుల్యాల మంజుల, మరుపట్ల సుజాత, రాజు, హరినాథ్ పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

బైక్‌ల దొంగ అరెస్టు.. 3 స్కూటీలు స్వాధీనం

హసన్‌పర్తి: వరుస బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న వరంగల్‌లోని రహమత్‌పుర ఎల్బీనగర్‌కు చెందిన మహ్మద్ వసీంను పోలీసులు అరెస్టు చేశారు. ఈమేరకు అతడి నుంచి మూడు స్కూటీలను స్వాధీనం చేసుకున్నట్లు హనుకొండ పోలీస్ ఇన్‌స్పెక్టర్ వై.సతీష్ తెలిపారు.

కేసు నమోదు

ఖిలా వరంగల్: రోడ్డు క్రాస్ చేస్తున్న వృద్ధుడిని కారుతో ఢీకొట్టి తీవ్రగాయాలకు కారకుడైన డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ వెంకటరత్నం తెలిపారు. దూపకుంట గ్రామానికి చెందిన జేరుపోతుల మల్లయ్యను ఢీకొట్టిన కారు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ వివరించారు. అలాగే, ఓ వ్యక్తిపై దాడి చేసిన నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ వెంకటరత్నం తెలిపారు.

స్విమ్మింగ్ పూల్ సమస్యలు పరిష్కరించాలి

హన్మకొండ అర్బన్: బాలసముద్రంలోని స్విమ్మింగ్ పూల్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కాకతీయ స్విమ్మింగ్ పూల్ అసోసియేషన్ బాధ్యులు కోరారు. ఈమేరకు అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డికి సోమవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్షలాది రూపాయల ఆదాయం వస్తున్నప్పటికీ స్విమ్మింగ్ పూల్‌లో కనీస సౌకర్యాలు కరువయ్యాయని పేర్కొన్నారు. స్విమ్మింగ్ పూల్‌లో నీరు సరిగ్గా శుద్ధి చేయకపోవడంతో స్విమ్మర్లు ఎలర్జీతో పాటు అనారోగ్యానికి గురవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్విమ్మింగ్ పూల్ అసోసియేషన్ చైర్మన్ సునీల్‌రెడ్డి, అధ్యక్షుడు ఠాకూర్ ప్రవీణ్‌సింగ్, కృష్ణమాచార్య, రాజశేఖర్, హరి, సాయిలు, బద్రీనాథ్, జగదీష్, మిలిటరీ మేజర్ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ యంత్రానికి పూజలు

కాశిబుగ్గ: అయోధ్య రామాలయంలో గోవిందానంద సరస్వతి చేతుల మీదుగా ప్రతిష్ఠించనున్న శ్రీరామ యంత్రానికి కాశిబుగ్గలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. నగరానికి సోమవారం ఊరేగింపుగా వచ్చిన యంత్ర వాహనానికి భక్తులు స్వాగతం పలికి కాశిబుగ్గలోని కాశీవిశ్వేశ్వర రంగనాథ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

సదర్ సమ్మేళనం వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



కాజీపేట: సదర్ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని యాదవ సంఘం నాయకులు కోరారు. ఈమేరకు సమ్మేళనం వాల్‌పోస్టర్లను కాజీపేట పట్టణంలో సోమవారం ఆవిష్కరించారు. హనుమకొండ గోకుల్‌నగర్‌లో బుధవారం సాయంత్రం ప్రారంభమయ్యే సదర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర మేకల పెంపకందారుల మాజీ చైర్మన్ మేకల కేదారి యాదవ్ ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్లను పుర వీధుల్లో అంటించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కొండా అశోక్ యాదవ్, మేషబోయిన సాంబయ్య యాదవ్, గంగ రమేష్ యాదవ్, బైరబోయిన రమేష్ యాదవ్, కొండా శివకుమార్, బక్కతట్ల టింకు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.